
## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు..





ఉప్పల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన బండారి లక్ష్మారెడ్డిని గురువారం కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ మహిళా నాయకురాలు భవానీ, బోదాసు రవి



ఉప్పల్ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన బండారి లక్ష్మారెడ్డిని గురువారం నెర్ధం భాస్కర్‌గౌడ్ కలిశారు. ఈమేరకు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మహేష్ గౌడ్, పల్లె నర్సింగ్‌రావు, తదితులు పాల్గొన్నారు. - ఉప్పల్, డిసెంబర్ 7

## దేవాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



ఎల్లమ్మ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న శ్రీధర్, తదితరులు

మల్కాజిగిరి, డిసెంబర్ 7: దేవాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. గురువారం మచ్చబొల్లారం డివిజన్, కృష్ణానగర్‌లోని ఎల్లమ్మ దేవాలయం పునర్నిర్మాణం సందర్భంగా శ్రీధర్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోలి రమేశ్, పరమేశ్, పవన్‌కుమార్, చిన్నాయాదవ్, సతీష్, జగ్గు, రేవంత్‌రెడ్డి, రాజేశ్, సూరి, గణేశ్, సత్యనారాయణ, రమేశ్, జావేద్, భాస్కర్, రాంబాబు, అశోక్, నరేందర్, విమల, వర్ష, సరిత, హరిత, తదితరులు పాల్గొన్నారు.

## వైన్‌షాప్ అనుమతులు రద్దుచేయాలి ..



వైన్‌షాప్ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ ఉప్పల్ మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్న మహిళలు

రామంతాపూర్, డిసెంబర్ 7 : రామంతాపూర్ కేటీఆర్‌నగర్,శ్రీరమణపురం, టీవీకాలనీ, చర్చీకాలనీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం కేటీఆర్‌నగర్ వద్ద వైన్‌షాప్ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నేత శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేవేందర్‌నగర్ నుంచి అలీకేఫ్ వరకు ఉన్న సర్వీస్ రోడ్డుపై కేటీఆర్‌నగర్ వద్ద వైన్‌షాప్ ఏర్పాటు చేశారని, దీనివల్ల సదరు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు. తక్షణం ఆ అనుమతులు రద్దు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వెంకటేశ్వర్లు, భీష్మాచారి, సత్తిరెడ్డి, సుధాకర్, నర్సింహ, అడ్వకేట్ రాఘవేంద్ర, పద్మ, యాదమ్మ, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## వర్తక వ్యాపారుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కుషాయిగూడ మార్కెట్ కమిటీ సభ్యులు

చర్లపల్లి, డిసెంబర్ 7 : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని వర్తక వ్యాపారుల సంక్షేమానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కుషాయిగూడ మార్కెట్ వర్తక సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ కాంట మార్కెట్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ .. నియోజకవర్గ పరిధిలోని మార్కెట్లలో సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా కుషాయిగూడ కాంట మార్కెట్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించడంతో పాటు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలంరెడ్డి, రాంచందర్‌గౌడ్, రఘు, కుషాయిగూడ మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో ఒకరు మృతి

నేరేడ్‌మెట్, డిసెంబర్ 7: రైలు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన జడ్చర్లలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గౌతంనగర్ డివిజన్, జేఎల్ఎంఎస్ నగర్‌కు చెందిన శ్రీనివాస్ బుధవారం జడ్చర్లలో బంధువు మరణించగా అంత్యక్రియలకు వెళ్లాడు. అత్యక్రియలు పూర్తి చేసుకుని తిరుగు ప్రయాణంలో రైలు ప్రమాదంలో మరణించాడు. అంత్యక్రియల కోసం మృతుడి కుటుంబానికి కార్పొరేటర్ సునీతారాయుయాదవ్, రాము యాదవ్‌లు రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతిడి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## 10న కాప్రా కాపు కులాల కార్తీకమాస వనభోజన మహోత్సవం

మల్లాపూర్, డిసెంబర్ 7 : ఈ నెల 10న కాప్రా కాపు కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో 24వ కార్తీకమాస వనభోజన మహోత్సవం ఓఆర్ఆర్ కీసరలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మహోత్సవంలో కాపు, తెలగ, బలిజ, ఒంటరి మున్నూరు కాపు, తూర్పు కాపు సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.

## పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలి




లయోలా కాలేజీలో జరిగిన యువజనోత్సవంలో విద్యార్థులు

మల్కాజిగిరి, డిసెంబర్ 7: విద్యార్థులు చదువుతోపాటు తమ విలువైన ఆలోచనలకు పదును పెట్టాలని లయోలా కాలేజ్ ప్రిన్సిపాల్ రెవ.పాదర్ జోజి రెడ్డి అన్నారు. గురువారం అల్వాల్‌లోని లయోలా కాలేజీలో యువజనోత్సవ సాంస్కృతిక సంబురాలకు వివిధ కాలేజీల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవ.పాదర్. అమర్‌రావు, రెవ.పాదర్. డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్, కో ఆర్డినేటర్ శరత్‌చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేయాలి

చర్లపల్లి, డిసెంబర్ 7 : ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కర్రె సత్యనారాయణ నియమితులైయ్యారు. గురువారం చర్లపల్లి డివిజన్, కుషాయిగూడలోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర స్థాయి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు క్రాంతి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నూతన కమిటీల నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. త్వరలో రాష్ట్ర కమిటీతోపాటు జిల్లాలవారీగా నూతన కమిటీ నియామకాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు వినతులు

దుండిగల్, డిసెంబర్ 7 : బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును గురువారం నియోజకవర్గ ప్రజలు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలను వివరించి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు.కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉన్నారు.

## గ్యార్వీ వేడుకలకు ఏర్పాట్లు

జగద్గిరిగుట్ట, డిసెంబర్ 7 : ఆధ్యాత్మిక కార్యక్రమాలతో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. జగద్గిరిగుట్ట మఖ్దూంనగర్ భగత్‌సింగ్ మార్గ్‌లో శనివారం జరుగనున్న గ్యార్వీ పండుగ ఏర్పాట్లను గురువారం బీఆర్ఎస్ నేతలు సయ్యద్‌రషీద్, జైహింద్, హజరత్అలీ పరిశీలించారు. పరిసరాలను చదును చేసి వేడుకలు, ప్రార్థనలకు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కులమతాలకు అతీతంగా జరిగే గ్యార్వీ వేడుకల్లో మైనార్టీలు, స్థానికులంతా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో వృద్ధుడు అదృశ్యం

బాలానగర్, డిసెంబర్ 7 : ఫతేనగర్ డివిజన్‌లో ఇంటి నుంచి బయ టకు వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం... ఫతేనగర్ డివిజన్ గౌతంనగర్‌కు చెందిన దాయరాజు సుబ్బారావు(70) గురువారం ఉదయం 8 గంటలకు ఇంటి నుంచి బయ టకు వెళ్లాడు. ఎక్కడకు వెళ్లాడో ఇంట్లో ఎవరికీ చెప్పలేదు. సుబ్బారావు ఆచూకీ కోసం పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఫలితం లేకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## ఇమ్మాన్యుయేల్ మరణం క్రైస్తవ సమాజానికి తీరనిలోటు




ఇమ్మాన్యుయేల్ సంతాప సభలో మాట్లాడుతున్న జెరుసలేం ముత్తయ్య

రామంతాపూర్, డిసెంబర్ 7 : దిలైఫ్ సొసైటీ మెంబర్ ఇమ్మాన్యుయేల్ మరణం క్రైస్తవ సమాజానికి తీరనిలోటని జెరుసలేం ముత్తయ్య తెలిపారు. గురువారం ఉప్పల్ గాంధీనగర్‌లోని కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దిలైఫ్ సొసైటీ ద్వారా గత 16 ఏళ్లుగా కులమతాలకు అతీతంగా ఆత్మహత్యాయత్నం చేసుకున్నవారికి కౌన్సెలింగ్ ఇచ్చి .. 650 మంది ప్రాణాలను కాపాడారన్నారు. అలాగే.. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు , క్రైస్తవ నాయకులు, బిషప్‌లు, ఫెలోషిప్ చైర్మన్లు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల మోజెస్ రాధాకృష్ణ, జార్జ్అపోల్లస్, గోన ఫిలిఫ్, అగ్రిప్పరాజు, డాక్టర్ సోలోమోనుశ్రీనివాస్, జోసిఫిన్, ఏనోషు , తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కీసరగుట్ట ఆలయం తరపున వేదపండితులు ఆశీర్వచనం చేశారు. గురువారం ఉదయం కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం రమేశ్‌శర్మ .. ఎమ్మెల్యే పేరుమీద కీసరగుట్టలో పూజలు నిర్వహించి, అనంతరం వేదపండితులతో కలిసి ఎమ్మెల్యే నివాసంకు వెళ్లి ఆయనకు వేదపండితుల చేత ఆశీర్వచనం చేయించారు. - కీసర, డిసెంబర్ 7

## త్వరలో ఎస్బీహెచ్ పార్కు సుందరీకరణ పనులు

అంబర్‌పేట, డిసెంబర్ 7: బాగ్అంబర్‌పేట డివిజన్ ఎస్బీహెచ్ కాలనీ పార్కులో త్వరలోనే సుందరీకరణ పనులు చేపడుతామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన కాలేరు వెంకటేశ్‌ను గురువారం కాలనీ వాసులు పార్కు ఆవరణలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో అభివృద్ధి పనులు కొనసాగిస్తామని, త్వరలో పార్కు సుందరీకరణ పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిహెచ్ చంద్రమోహన్, నాయకులు కవితారావు, పల్లె భారతిరెడ్డి, టి.రమేష్, పద్మజ ముదిరాజ్ పాల్గొన్నారు.

## విధులు నిర్వహిస్తూ ఆరోగ్యాలను కాపాడుకోవాలి

కాచిగూడ,డిసెంబర్ 7: రైల్వే సిబ్బంది విధులు సమర్థవంతంగా నిర్వహిస్తూ ఆరోగ్యాలను కాపాడుకోవాలని హైదరాబాద్ రైల్వే డీఆర్ఎం లోకేశ్ వైష్ణోయ్ సూచించారు.కాచిగూడ రైల్వేస్టేషన్‌లో హైదరాబాద్ డివిజన్‌లోని లోకో,అసిస్టెంట్ లోకో పైలెట్ కుటుంబాలకు గురువారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో అధిక సంఖ్యలో లోకో పైలెట్ కుటుంబాలు పాల్గొని బీపీ, షుగర్ తదితర ఆరోగ్య సంబంధిత వైద్య పరీక్షలు చేయించుకుని మందులను పొందారు.